పేదల పక్షపాతి జగనన్న

- 'వై ఏపీ నీడ్స్ జగన్'లో పార్టీ సమన్వయకర్త దీపిక

హిందూపురం: పేదల ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త టిఎన్.దీపిక అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు ఇందిరానగర్‌లో వార్డు కౌన్సిలర్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. తొలుత జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాల్లోని పథకాలను వివరించారు. పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త టిఎన్.దీపిక మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 19వ వార్డు సచివాలయ పరిధిలో నాలుగున్నర ఏళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా మొత్తం రూ.17,96,35139 లబ్ధి చేకురిందన్నారు. రానున్న కాలంలో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా దేశంలోనే మేటిగా నిలుపుతారని చెప్పారు. ఎన్నికల సమయంలో వందల కొద్ది అమలు కానీ హామీలు ఇవ్వడం, తీరా ఆ ఎన్నికల్లో గెలిస్తే మేనిఫెస్టోను మాయం చేయడం చంద్రబాబుకు పరిపాటిగా మారిపోయిందన్నారు. అధికారంలోకి రావడం కోసం నీతి నిజాయితీ అనేవి ఏవీ లేకుండా సిగ్గు లేకుండా ఎవరితోనైనా కలుస్తాడు.. ఎవరినైనా కలుపు కుంటాడన్నారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండటంతో మళ్లీ బూటకపు మాటలు హామీలతో వస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఒక అన్నలా ఒక తమ్ముడిలా ఒక కొడుకులా మన కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అండగా నిలిచే జగనన్నకే మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, వైస్ చైర్మన్ బలరాంరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మినారాయణ, కౌన్సిలర్లు షాజియా, మల్లికార్జున, నాగేంద్రమ్మ, రహమత్‌బీ, అయుబ్, జయప్ప, మల్లికార్జున గౌడ్, రామచంద్ర, రోషన్ అలీ, జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా జనరల్ సెక్రెటరీ ఇలియాజ్, నాయకులు మహేష్, నాగరాజు, వెంకటేష్ రెడ్డి, బాబు, కో-ఆప్షన్ మెంబర్ రహమాత్, జెసీఎస్ కన్వీనర్ నౌషాద్, నాయకులు కవిత, చాంద్, మల్లికా భాను, సోమశేఖర్‌రెడ్డి, మస్తాన్, భాను, భారతి, షాజహాన్, శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ కన్వీనర్ సాదిక్, జేసీఎస్ కన్వీనర్ శివ శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.



హిందూపురంలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త టిఎన్.దీపిక



గోరంట్ల మండలం వానవోలులో పథకాలను వివరిస్తున్న పార్టీ నాయకులు

గోరంట్ల: వైఎస్సార్‌సీపీని మరోమారు ఆశీర్వదించాలని ఆపార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప తెలిపారు. శుక్రవారం మండలంలోని వానవోలు సచివాలయ పరిధిలోని గ్రామాల్లో సర్పంచ్ శ్రీరాములు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి గడపకూ పార్టీ శ్రేణులు వెళ్లి వివరించారు. పేదలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, వానవోలు సహకార సంఘం అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ రాఘవేంద్రరావు, ఉప సర్పంచ్ బాబు, నాయకులు, వలంటీర్లు, గృహసారథులు, తదితరులు పాల్గొన్నారు.

తిప్పేరుద్ర సన్నిధిలో ఎమ్మెల్యే



తిప్పేరుద్ర స్వామికి మొక్కులు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: కర్ణాటక చెళ్లకెర తాలుకాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాయకనహట్టి తిప్పేరుద్రస్వామి ఆలయాన్ని శుక్రవారం సాయంకాలం స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి సందర్శించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈసందర్భంగా తిప్పేరుద్రస్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు చిక్కన్న, శివకుమార్ తదితరులు ఉన్నారు.

కల్లుమర్రిలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

మడకశిరరూరల్: మండలంలోని కల్లుమర్రి గ్రామంలో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జరిగింది. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అర్హులందరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలనిరు. బీజేపీ నాయకులు,కార్యదర్శి, పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఘనంగా మారెమ్మ విగ్రహ ప్రతిష్టాపన



మారెమ్మ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకరనారాయణ

పరిగి: ఎర్రగుంటలో వెలసిన మారెమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గ్రామస్తుల, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ హాజరయ్యారు. అనంతరం ఆలయంలో ప్రతిష్ఠించిన మారెమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాలకృష్ణ, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి ప్రభాకర్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అడ్డుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ రమేష్‌బాబు

పెనుకొండ: బాల్య వివాహాలను అడ్డుకోవాలని కియా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రమేష్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటగిరిపాళ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ బాల్య వివాహాలను విద్యార్థులు వ్యతిరేకించి, ఉన్నత విద్యపై దృష్టి సారించాలన్నారు. ఉన్నత విద్యతో విద్యార్థినులు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. దిశ యాప్‌పై అవగాహన కల్పించారు. సమావేశంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రూ.75 లక్షలతో కల్యాణ మంటప నిర్మాణం



కల్యాణ మంటప నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న టీటీడీ అధికారులు

రొద్దం: పురాతన రొద్దకాంబదేవి ఆలయం వద్ద టీటీడీ ఆధ్వర్యంలో కల్యాణ మంటపం నిర్మాణానికి టీటీడీ అధికారులు శుక్రవారం భూమి పూజ చేశారు. రూ.74 లక్షలతో కల్యాణ మంటపం నిర్మించనున్నట్లు టీటీడీ ఏఈ దివాకర్ తిరుమలరావు తెలిపారు. వేంకటేశ్వరస్వామి ఆశీర్వాదంతో నాలుగు నెలల్లో నిర్మాణం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, కాంట్రాక్టర్ ఆదినారాయణరెడ్డి, గ్రామస్తులు ఆర్‌పి రవిశేఖర్‌రెడ్డి, నరసింహులు, వాల్మీకి చంద్రశేఖర్, ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.

డ్రైన్ల ఏర్పాటుకు చర్యలు



సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీపీ పురుషోత్తమ రెడ్డి

చిలమత్తూరు: మండలంలోని మరవకొత్తపల్లిలోని ఎస్సీ కాలనీలో డ్రైన్లు నిర్మించి మురుగు నీరు రాకుండా పరిష్కారం చూపుతామని ఎంపీపీ పురుషోత్తమరెడ్డి అన్నారు. కాలనీ నుంచి వచ్చే మురుగునీటితో పొలాలకు వెళ్లే రైతులకు ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. త్వరలోనే డ్రైన్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రవీంద్రరెడ్డి, రంగారెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శంకర్‌రెడ్డి, నయిముల్లా, భాస్కర్‌రెడ్డి , రైతులు తదితరులు పాల్గొన్నారు.

శనీశ్వరాలయ అభివృద్ధికి కృషి



ఆలయ సమితి నూతన ఉపాధ్యక్షుడిని అభినందిస్తున్న దృశ్యం

పావగడ: స్థానిక శనీశ్వరాలయం అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఎస్ఎస్‌కే(శ్రీ శనిమహాత్మ కార్య నిర్వాహక) సంఘం నూతన ఉపాధ్యక్షుడు జి.అనిల్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ నిర్ణయాల మేరకు ఆలయ అభివృద్ధికి పాటు పడతానన్నారు. ఇదిలా ఉంటే అతని తండ్రి జీఎస్ ధర్మపాల్ 2000-2020 వరకు ఎస్ఎస్‌కే సంఘం అధ్యక్షుడిగా విధులు నిర్వహించారు. అతని హయాంలోనే ఎస్ఎస్‌కే సముదాయ భవనం, అన్నపూర్ణ దాసోహ భవనం, అతిథి గృహం, ఎస్ఎస్‌కే శాంతి జూనియర్ కళాశాల ఏర్పాటయ్యాయి. ఎస్ఎస్‌కే సంఘంలో 15 మంది డైరెక్టర్లు, 160 మంది జీవిత కాల సభ్యులు ఉన్నారు.

తెరచుకున్న అంగన్‌వాడీ కేంద్రాలు

పరిగి: మండలంలోని ప్రతి గ్రామంలోనూ అంగనవాడీ కేంద్రాలు శుక్రవారం యథావిధిగా తెరుచుకున్నాయి. శుక్రవారం ఉదయం ప్రతి అంగన్‌వాడీ కేంద్రం తెరవాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాల అందాయి. వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, మహిళా కానిస్టేబుళ్లతోపాటు ఆశావర్కర్లను వినియోగించుకోవాలని స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. దీంతో మండల ప్రత్యేకాధికారి ప్రసాద్ రావు, ఎంపీడీఓ సరస్వతి ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. మండలంలోని ప్రతి అంగనవాడీ కేంద్రానికి వెళ్లి మొత్తం 89 అంగన్‌వాడీ కేంద్రాలను తెరిపించారు.

హిందూపురం టౌన్: అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తుండడంతో మూతబడ్డ అంగన్‌వాడీ కేంద్రాలను అధికారులు తెరిపించారు. శుక్రవారం హిందూపురం పట్టణ, మండలంలో పలు కేంద్రాలను ఉన్నతాధికారుల ఆదేశాలతో ఐసీడీఎస్ సీడీపీఓ రెడ్డి రమణమ్మ తెరిపించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు, వలంటీర్లకు బాధ్యతలు అప్పగించారు. మిట్టమీదపల్లి, ఎస్ఎస్ మిల్లు సిరికల్చర్ కాలనీలతో పాటు పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో భోజన వసతి కల్పించారు.



కొడిగెనహళ్లిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరిపిస్తున్న ఎంపీడీఓ సరస్వతి

వైఎస్సార్‌సీపీ నాయకుడికి పితృవియోగం

పరిగి: వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ శంకరప్పకు పితృవియోగం కలిగింది. మండల కేంద్రం పరిగి 40 ఇండ్ల కాలనీలో నివాసం ఉంటున్న శంకరప్ప తండ్రి పూజారి రామదాసప్ప (82) శుక్రవారం మృతిచెందాడు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పరిగికి వచ్చి, రామదాసప్ప మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం శంకరప్పను పరామర్శించారు. అనంతరం శాసనకోటలో ఇటీవల చనిపోయిన డీలర్ నారాయణరెడ్డి, బెస్త అనిల్‌కుమార్ కుటుంబ సభ్యులను వేర్వేరుగా కలిసి పరామర్శించారు. ఎర్రగుంటలో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ శివనారాయణను కలిసి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.



రామదాసప్ప మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

మడకశిరరూరల్: టెన్త్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని డీవైఈఓ రంగస్వామి సూచించారు. మణూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనాన్ని రుచి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ నిర్వాహకులు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. టెన్త్ పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్నాయని విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎంఈఓలు భాస్కర్, నరసింహమూర్తి, హెచ్‌ఎం సంధ్యారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



భోజనం రుచి చూస్తున్న డీవైఈఓ రంగస్వామి

తిరుమలకు పాదయాత్ర



రొద్దం: మండలంలోని ఎల్‌జీబీనగర్ నుంచి తిరుమల వేంకటేశ్వరస్వామి సన్నిధికి శుక్రవారం భక్తులు పాదయాత్రగా వెళ్లారు. కాలినడక వెళ్లి వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే మంచి జరుగుతుందన్న నమ్మకంతో వెళ్తున్నట్లు భక్తులు తెలిపారు. దాదాపు 350 కిలోమీటర్లు పాదయాత్రగా వెళ్లి స్వామిని దర్శించుకుంటామని వారు చెప్పారు.

రుచికరమైన భోజనం అందించాలి

హిందూపురం అర్బన్: విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని డీఆర్‌డీఏ పీడీ నరసయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గుడ్డంపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రం, ఎంపీపీ స్కూల్‌ను తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు శ్రీరామిరెడ్డి, నాగరాజు, రామమోహన్, రామకృష్ణ, అనిల్‌కుమార్ విఆర్‌ఓ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ గుర్తించడానికే వైజ్ఞానిక ప్రదర్శన



నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మడకశిరరూరల్: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించామని పాపసానిపల్లి పాఠశాల హెచ్‌ఎం రామకృష్ణ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు పలు నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థుల్లో తమ సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇది మంచి వేదికని హెచ్‌ఎం తెలిపారు. చదువుతో పాటు క్రీడలు,సైన్స్ ప్రదర్శనలపై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలన్నారు. మండల స్థాయికి ఎంపికైన విద్యార్థులను వైఎస్సార్‌సీపీ నాయకుడు జగన్నాథ్‌రెడ్డి అభినందిస్తూ బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు నాగరాజు,సురేష్, హరిప్రసాద్, వాణికుమారి, వెంకటేశులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రతిభతోనే భవిష్యత్

పెనుకొండ: వైజ్ఞానిక ప్రతిభతోనే విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నతంగా రాణిస్తారని ఎంఈఓ చంద్రశేఖర్, సుధాకర్ తెలిపారు.శుక్రవారం మండలంలోని గుట్టూరు ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ నమూనాలను తయారు చేసి, పాఠశాలలో ప్రదర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓలు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలను గ్రామస్తులు, ఇతర పాఠశాలల విద్యార్థులు తిలకించారు.



నమూనాలను పరిశీలిస్తున్న ఎంఈఓలు

నేడు వైజ్ఞానిక ప్రదర్శన

అమరాపురం: హలుకూరు సమీపంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో శనివారం వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. ప్రదర్శనకు మండలంలోని 12 ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరవుతున్నారన్నారు.

శుభకార్యం

గోరంట్ల: గోరంట్ల సహకార సొసైటీ మాజీ అధ్యక్షుడు శింగిరెడ్డిపల్లి మునిశ్వరప్ప మనువరాలు వివాహ వేడుకకు ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ హాజరయ్యారు. శుక్రవారం స్థానిక రాజ్ ఫంక్షన్ హాలులో వివాహం జరిగింది. ఎమ్మెల్యే శంకరనారాయణ వధూవరులు కుసుమాంజలి, వంశీధర్మపాల్‌ను ఆశీర్వదించారు.

బోరెడ్డిపల్లి రోడ్డు పనులు ప్రారంభం

పరిగి: మండల కేంద్రం పరిగి నుంచి బోరెడ్డిపల్లికి వెళ్లే రోడ్డు పనులు శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ప్రత్యేక చొరవతో స్థానిక ప్రజాప్రతినిధులు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. రూ.35 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి, పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ సవిత, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీ, లింగమ్మ, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి ప్రభాకర్, కోఆప్షన్ మెంబర్ సలీం, ఆల్తాఫ్, శివశంకర్, రామాంజి, మాజీ మండల కన్వీనర్ జయరాం, నాగరాజు, శిరేకోళం పంచాయతీ సర్పంచ్ ప్రభాకర్ పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ఆదుకోవాలి

సోమందేపల్లి: బ్యాంకులు చేనేత కార్మికులకు ష్యూరిటీ లేకుండా రూ.2లక్షల వరకు ముద్రా రుణాలు ఇవ్వాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకట నారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పవర్‌లూమ్స్ దెబ్బకు చేతి మగ్గాలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. చేతిమగ్గాలపై ఆధారపడిన వారిని ఆదుకోవాలని కోరారు. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు జరగకుండా వేధింపులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. చేనేత కార్మిక సంఘం నాయకులు బాలస్వామి, అశోక్, నాగరాజు, రామాంజిచారి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

మడకశిర వాసి ఆత్మహత్య

యశవంతపుర: ప్రైవేటు కంపెనీ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన బెంగళూరు నగరంలోని టి దాసరహళ్లిలో జరిగింది. శ్రీసత్యసాయి జిల్లా మడకశిరకు చెందిన గోవింద(24) ఆరేళ్లుగా పీణ్యా సమీపంలోని కేఆర్‌డీఆర్ వాచ్ కంపెనీలో పని చేస్తున్నాడు. రాత్రి సమయంలో ఒక తాను నివాసం ఉంటున్న ప్రాంతంలోనే ఒక అపార్ట్‌మెంట్‌లో పనిచేసి అక్కడే నిద్రించేవాడు. ఈ క్రమంలో ఎక్కువ రోజులు సెలవు పెట్టడంతో పనినుంచి తొలగిస్తామని వాచ్ కంపెనీ మేనేజర్, సూపర్‌వైజర్ బెదిరించినట్లు మొబైల్ ఫోన్‌లో రికార్డు చేయడంతో పాటు ఒక లేఖలో తన ఆవేదనను వెల్లగక్కాడు. అపార్ట్‌మెంట్ మెట్లకు వేసిన ఇనుప కంబీకి గురువారం రాత్రి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బాగలగుంట పోలీసులు వచ్చి డెత్‌నోట్‌ను స్వాధీనం చేసుకొని మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. కంపెనీ మేనేజర్, సూపర్‌వైజర్‌ను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

మడకశిర: రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆ శాఖ ఎస్ఈ సురేంద్ర తెలిపారు. శుక్రవారం ఆయనమడకశిర నియోజకవర్గంలో పర్యటించారు. ఈసందర్భంగా పట్టణంలోని యాదవ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి విద్యుత్ సిబ్బంది సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రైతులకు అందించే విద్యుత్ సబ్సిడీపై సిబ్బందితో చర్చించారు. ఇక నుంచి ప్రతినెలా ప్రభుత్వం రైతులకు విద్యుత్ సబ్సిడీని డీబీటీ ద్వారా వారి ఖాతాల్లోకి జమ చేస్తుందన్నారు. ఈప్రక్రియ పకడ్బందీగా సకాలంలో పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రైతులకు మెరుగైన సేవలందించడానికి కృషి చేయాలన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం చేయకూడదన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని కోరారు. విద్యుత్ బిల్లుల వసూలులో కూడా లక్ష్యం సాధించాలని సూచించారు. ఈఈ భూపతిరాజు, డీఈ సుబ్రహ్మణ్యప్రసాద్, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ మండలాధ్యక్షుడిగా మూర్కన్నప్ప

అమరాపురం: భారతీయ జనతా పార్టీ మండలాధ్యక్షుడిగా మూర్కన్నప్పను నియమిస్తూ జిల్లా పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందినట్లు మూర్కన్నప్ప తెలిపారు. తన నియామకానికి సహకరించి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ హనుమంతప్ప, సీనియర్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ లబ్ధి

హిందూపురం: పేద, మధ్య తరగతి కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించి సంక్షేమ ప్రదాతగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త టిఎన్.దీపిక అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు చౌడేశ్వర కాలనీ-2 వన్నమ్మ కాలనీ వద్ద కౌన్సిలర్ రామచంద్ర ఆధ్వర్యంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ప్రజాప్రతినిధులు, నాయకులు, వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. జగనన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. పథకాలను సచివాలయ కార్యదర్శులు, వలంటీర్ల ద్వారా ఇంటి ముంగిటకే అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి కుటుంబం ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదిస్తోందని తెలిపారు. చంద్రబాబు ఇతర పార్టీలతో కలిసి కుయుక్తులతో సొంత పత్రికలు, ఎల్లో మీడియా ద్వారా జగనన్న పాలనపై అసత్య కథనాలు ప్రచురిస్తున్నారని పేర్కొన్నారు. ఎల్లో మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయిస్తూ విషం చిమ్ముతున్నారని విమర్శించారు. ఎన్ని కుయుక్తులు పన్నినా ఎందరితో కలిసి కుట్రలు చేసినా ప్రజల మనస్సులో నుంచి జగనన్నను చెరిపేయలేరన్నారు. రానున్నది జగనన్న సుస్థిర ప్రజా పాలన మరింత సమర్థవంతంగా ఉండబోతోందన్నారు. అనంతరం సమన్వయకర్త ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు లక్ష్మీకాంత్, వేణుగోపాల్, కుమార్, గంగాధర, కదిరీష్, రాము, రత్నమయ్య, బషీర్, మంజు, బాబావలి, ఇర్ఫాన్, ప్రసన్న రెడ్డి, జగన్, శ్రీరాములు నరసింహ మున్సిపల్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త టిఎన్.దీపిక

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

పావగడ: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని స్థానిక జేఎంఎఫ్‌సి సీనియర్ సివిల్ న్యాయమూర్తి, న్యాయ సేవా సమితి అధ్యక్షురాలు ఎంఎస్ హరిణి సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. న్యాయ వంచితులకు చట్టం పరిధి లో న్యాయం లభించేలా న్యాయ సేవా సమితి సలహాలు ఇస్తుందన్నారు. ప్రతి ఒక్క బాధితుడు న్యాయ సేవా సమితిని ఆశ్రయించాలన్నారు. విద్యార్థులు సైతం చట్టంపై అవగాహన కల్పించుకొని ఇతరులకు తెలియజేయాలన్నారు. ప్రధాన సివిల్ న్యాయమూర్తి విస్మిత మాట్లాడుతూ విద్యార్థులు దేశ ప్రగతికి పునాదులని, మంచి మార్గంలో నడిచి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హెచ్ శేషనందన్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువు కోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బసవలింగప్ప, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న న్యాయమూర్తులు

పొట్టి శ్రీరాములు, వల్లభాయ్ పటేల్‌కు నివాళి



మడకశిరలో వల్లభాయ్ పటేల్, పొట్టి శ్రీరాములు చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



హిందూపురంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

మడకశిర: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్‌పటేల్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారి త్యాగాలను వక్తలు కొనియాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచు ఎస్ఎస్ కృష్ణమూర్తి, కౌన్సిలర్లు అన్సర్, అంజన్, శ్రీనివాస్, సుధాకర్‌నాయక్, సోషల్ మీడియా కన్వీనర్లు జయరాజ్, నగేష్, సచివాలయ కన్వీనర్లు అంజలి, గోపి తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం టౌన్: స్థానిక చిన్నమార్కెట్‌లోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం నాయకులు నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు త్యాగఫలితమే ఆంధ్రరాష్ట్ర అవతరణ అన్నారు. ఆయన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జేపీకే రాము, కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి రవీంద్రుడు, యువజన సంఘం అధ్యక్షుడు రాఘవేంద్ర, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

హిందూపురం: మండలంలోని కిరికెర పంచాయతీ వీవర్స్ కాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త సోమశేఖర్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. సోమశేఖర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ధనుంజయరెడ్డి, వైస్ సర్పంచ్ నరేంద్ర, నాయకులు మంజునాథ్, రంగయ్య, శ్రీరాములు, నరసింహులు, హేమంత్‌రెడ్డి, సుబ్బు పాల్గొన్నారు.